ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 20 ఏప్రిల్, 2026 | పేజీలు : 06

## నేటి ప్రజా పాలన తాత్కాలిక రద్దు

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేడు సోమవారం జిలాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం విధుల్లో నిమగ్నమై ఉన్నందున సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజావాణి రద్దు సమాచారం ప్రజలు గమనించి ఫిర్యాదులు ఇవ్వటానికి కలెక్టరేట్ కు రావొద్దని ఆయన సూచించారు.

# బిజెపి తెలంగాణను అవమానిస్తుంది



**ప్రజాపక్షం/జనగామ:** బిజెపి తెలంగాణను అడుగడుగునా అవమానిస్తుందని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 12 ఏళ్లలో తెలంగాణకు నైయా పైసా ఇవ్వలేదని మండిపడ్డారు. డిలిమిటేషన్ బిల్లుతో కలిసి మహిళా బిల్లును ప్రవేశపెట్టడం వలనే ఆమోదం పొందలేదన్నారు. స్టేషన్‌ఘనపూర్ మండలంలోని చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఆదివారం అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బిజెపి రాజకీయ కుట్రతోనే మహిళా బిల్లును లింక్ చేసి పెట్టిందన్నారు. మహిళా బిల్లును ప్రత్యేకంగా పెడితే ఏకగ్రీవంగా అమోదించబడేదని, మహిళా బిల్లు పాస్ కావాలని బిజెపి నేతలకు లేదన్నారు. డిలీమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోనున్నాయని, అందులో తెలంగాణకు కూడా నష్టం జరగనుందన్నారు. బిజెపి నాయకులు తెలంగాణ ప్రజల పోరాటాన్ని కించపరుస్తున్నారని, తెలంగాణ ఏర్పడిన రోజు నుండి ఇప్పటి వరకు అవమానిస్తూనే ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణను పాకిస్తాన్‌ల విడగొట్టారంటు దుర్మార్గపు మాటలతో తెలంగాణ ప్రజల్ని రెచ్చగొడుతున్నారన్నారు. గడిచిన 12 ఏళ్లలో ఒక్క రూపాయి కూడా తెలంగాణకు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు కేటాయించలేదన్నారు. బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప ప్రజలు, మహిళలు, పేదల అభివృద్ధి కోసం పనిచేయడం లేదన్నారు. కొంత మంది సన్నాసులకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కనబడడం లేదని, 1400 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇండిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, దేవాదుల కెనాల్ మరమ్మత్తు, సాగునీరు, నియోజకవర్గంలో సిసి రోడ్లు, సాగు, తాగునీరు, కమ్యూనిటి హాల్స్ నిర్మాణం, గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడవెల్లి లావన్య మల్లారెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్‌రెడ్డి, పొట్లపల్లి శ్రీధర్‌రావుతో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో గళమెత్తిన ఎంపి కావ్యకు

# విద్యార్థుల ఘన స్వాగతం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను లోక్‌సభలో తీవ్రంగా నిలదీసి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేలా గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు ఢిల్లీ నుంచి విచ్చేసిన సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో ఓయూ రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.పార్లమెంట్‌లో "కాకతీయ రుద్రమ"లా పోరాడిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు మద్దతుగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పూలమాలలతో అభినందించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, మహిళా చైతన్యాన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తన స్ఫూర్తిదాయక ఉపన్యాసాల ద్వారా ప్రతిబింబించారని కొనియాడారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానపరిచడాన్ని సహించబోమని, పార్లమెంట్‌లో తాను వ్యక్తపరిచింది తెలంగాణ ప్రజల గళమే" అని అన్నారు. "ప్రతి వర్గానికి న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగుతుంద ని పేర్కొన్నారు. తెలంగాణ హక్కులు, ఆత్మగౌరవం కో సం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్ప ష్టం చేశారు.

## ఏడు రోజుల సంక్షేమ వారాన్ని

# పటిష్ట కార్యచరణ: కలెక్టర్



**ప్రజాలక్షం/మెదక్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 20 నుండి 26వ తేదీ వరకు ఏడు రోజుల పాటు సంక్షేమ వారానికి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యలయం నుండి కలెక్టర్ ప్రతిమా సింగ్ గూగుల్ మీట్ ద్వారా ఏడు రోజుల సంక్షేమ వారానికి సంబంధించి జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎంపీడిఓలు, వివిధ సంక్షేమ శాఖ అధికారులు, ఆర్‌సిఓ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ జిల్లాలో ఏడు రోజుల సంక్షేమ వారాన్ని పటిష్ట కార్యచరణ ద్వారా నిర్వహించాలని ఇందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. అలాగే సమ్మర్ యాక్షన్ ప్లాన్ పకడ్బందిగా అమలు చేయాలన్నారు. రోజువారి షెడ్యూల్ కార్యక్రమాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ఎస్ సి., ఎస్ టి, బి సి, మైనారిటీ గురుకులాలు వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు, విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రేషన్ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు.

## రఘునాథపల్లిలో నేడు డిసిసి బ్యాంకు శాఖ ఏర్పాటు

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** రఘునాథపల్లిలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నూతన శాఖ నేడు ఏర్పాటు కానుంది. రఘునాథపల్లి నేషనల్ హైవే మెయిన్ రోడ్డులో బ్యాంకును ఏర్పాటు చేశారు. నూతన శాఖ ఏర్పాటు ద్వారా రఘునాథపల్లి మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు సేవలు మరింతగా అందుబాటులోకి రానున్నాయి. ఇక్కడ బ్యాంకు ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాల కాలంగా ఉంది. రైతులు తదితర వర్గాలు బ్యాంకు సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఎట్టకేలకు బ్యాంకు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు ఫిక్స్ డ్ డిపాజిట్లు, విద్యా రుణాలు, గొర్రెల పెంపకం, పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, ట్రాక్టర్లు హార్వెస్టర్ ల కొనుగోలుపై, మహిళా సంఘాలకు రుణాలు, తదితర సేవలు అందనున్నాయి. బ్యాంకు ఏర్పాటు ను ప్రకటించడంతో రైతులు,వివిధ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

## బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా గోపాల్ దాస్ ఉపేందర్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని కుందారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గోపాల్ దాస్ ఉపేందర్ ను, మండల కేంద్రం లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగగా, ఉపేందర్ ను మండల అధికార ప్రతినిధిగా, స్టేషన్ఘన్పూర్ మాజీఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారిని నియమించారు. ఉపేందర్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో, ఈ పదవి బాధ్యతను అప్పగించినందుకు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు, మండల పార్టీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే వరిధాన్యం విక్రయించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత అన్నారు. బచ్చన్నపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు, ఏపీఎం మాదారపు రవితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజిత, నాయకులు బాలకిషన్ గౌడ్, మసూద్, బాలమణి, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సెంటర్ నిర్వాహకులు చంద్రవ్వ, కనుకవ్వ, ఉన్నీసా బేగం, భవాని, మమత, వార్డు సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజెసిన ఎల సుందర్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రానికి చెందిన గ్రామ సిబ్బంది బొందుగుల రమేష్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ మండల నాయకులు ఏల సుందర్ ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట ఉప సర్పంచ్ కోమలత, వార్డు సభ్యులు మల్లయ్య, సందీప్, యాదగిరి, వేణు, యాకయ్య, యాదగిరి, నరసింహ, సంపత్, యాకస్వామి, శ్రీకాంత్, సంతోష్, తదితరులు న్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చని పార్టీ కాంగ్రెస్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** రేవంత్ రెడ్డి పోవాలి కేసీఆర్ రావాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోరిక అని స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని దీప్తి ఫంక్షన్ హాల్ లో, బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కన్వీనర్ చౌదరపల్లి శేఖర్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ అని కొట్టగలవు హాజరై వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో, రాక్షసుల ప్రదర్శిస్తూ, ప్రభుత్వ ధనాన్ని భక్షించుతున్నాడని వారు ఆరోపించారు. రాబోయే ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో, బిఆర్ఎస్ అభ్యర్థులు పోటీచేసి, కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు దక్కకుండా, దిమ్మతిరిగే విధంగా, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. గ్రామాలలో గ్రామసభలు నిర్వహించినప్పుడు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సామాన్య ప్రజలకు, దక్కలేదని, గ్రామ సభలో చర్చించి, ప్రజలకు న్యాయం జరిగే విధంగా పని చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎడ్ల లావణ్య, రాజు, బండ శోభ చంద్రమౌళి, గుగ్గిల రజిత, మంగమ్మ, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఏదునూరి వీరన్న, దుంబాల భాస్కర్ రెడ్డి, కొమురవెల్లి మాజీ చైర్మన్ సంపత్, గండి యాదగిరి, గట్టగల్ల శ్రీహరి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి, కే.వెంకటేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 17 భారతదేశానికి మహిళా సమాజానికి బ్లాక్ డే



**ప్రజాపక్షం/వేలేరు :** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు కల్పించే నారీశక్తి వందన్ బిల్లును కాంగ్రెస్,ఇండియా కూటమి అడ్డుకొని మహిళలకు తీరని అన్యాయం చేశాయని,ఏప్రిల్ 17 భారతదేశానికి,మహిళా సమాజానికి చీకటి రోజులాంటిదని బిజెపి వేలేరు మండలకార్యదర్శి కాట్రేవుల రాజుయాదవ్, జిల్లా నాయకుడు సీత దుర్గా ప్రసాద్ రావు అన్నారు. ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్,ఇండియా కూటమి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లులను ప్రవేశపెట్టడం వలన బిజెపికి మంచి పేరువస్తుందనే సదుద్దేశంతోనే ఓర్వలేకనే కాంగ్రెస్, ఇండియా కూటమిలు వ్యతిరేకించి వీగిపోవడానికి కారణమయి మహిళా సమాజానికి తీరని ద్రోహం చేశారని ,మహిళలపట్ల విపక్షాల అసలు స్వరూపం బయట పడిందని అన్నారు. నారీశక్తికి పెద్దపీట వేస్తూ దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములు చేయాలన్న ప్రధాని మోడి ధృడసంకల్పానికి అడ్డుపడ్డాయని అన్నారు.రాహుల్ గాంధీకి, రేవంత్‌రెడ్డికి, మహిళలగూర్చి మాట్లాడే హక్కలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్, ఇండియాకూటమికి మహిళలే తగిన బుద్ధిచెబుతారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండలఅధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్,జిల్లా నాయకుడు సీత దుర్గా ప్రసాధరావు, జిల్లా నాయుడు కీర్తి సురేష్, జనరల్ సెక్రెటరి లోనె శివాజి, మురావత్ రాజు, రుద్రోజు కిరణ్,సార సతీష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** లోక క్షేమం కోసం చేపట్టే యాగాలు ఎంతో పవిత్రమైనవని సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను ప్రతీ ఒక్కరూ సహకరించాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో బ్రహ్మశ్రీ కాసోజు సాయి నాథాచార్యులు ఆధ్వర్యంలో రుద్రయాగం, చండీయాగాలను నిర్వహించారు. పట్టణ కేంద్రంలో లోక కళ్యాణార్థం నిర్వహించిన చతుస్సష్టి కుండాత్మిక శ్రీ రుద్ర యాగం సహిత చండియాగం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ మహాయాగంలో 108 దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో యాగ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ యాగాలతో తొర్రూరు పట్టణమంతా ఆధ్యాత్మిక కార్యక్రమంతో భక్తి వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి హాజరై యాగశాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేద మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, వార్డు కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగాన్ని విజయవంతం చేశారు. యాగం సందర్భంగా నిర్వహించిన హోమాలు, పూజలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.

## నేడు రైతు భరోసా రెండో విడత కార్యక్రమం..



**ప్రజాపక్షం/నడికూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "రైతు భరోసా 2వ విడత కార్యక్రమం." ఈ నెల20న సాయంత్రం 4:00 గంటలకు నస్తుర్ పల్లి గ్రామం,కాటారం మండలం,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి హాజరై రైతులకు రైతు భరోసా రెండవ విడత నిధులను విడుదల చేయనున్నారు.నడికూడ మండల రైతుల సౌకర్యార్థం నాలుగు ప్రత్యేక బస్సులను ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ బస్సులు కంఠాత్మకూర్,నడికూడ,రాయపర్తి,చర్లపల్లి క్లస్టర్స్ వ్యవసాయ విస్తరణ అధికారులు (రూట్ ఆఫీసర్లు) ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3:00 గంటలకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతుందని కావున ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు,రైతు సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమాన్ని మండలంలోని నడికూడ,కంఠాత్మకూర్,రాయపర్తి రైతు వేదికల నుండి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా కూడా రైతు సోదరులు వీక్షించ వచ్చని కోరుతున్నామని మండల వ్యవసాయ అధికారి జై సింగ్ తెలిపారు.

## ఇ.వి శ్రీనివాస్ రావును పరామర్శించిన ఎంపి డాక్టర్ కడియం కావ్య

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి శ్రీనివాస్ రావు సోదరులు ఇ.వి సతీష్ కుమార్ ఇటీవల మరణించగా, వారి దశదినకర్మ కార్యక్రమం ఆదివారం ఎన్.వి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## జంగా రాఘవరెడ్డి చేతుల మీదుగా విక్కి జనరిక్-మెడికల్ షాప్ ప్రారంభం

**ప్రజాపక్షం/కాజీపేట :** భట్టుపల్లి లో దాడి కుమార స్వామిఅరుణ యాజమాన్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ది విక్కీ జనరిక్‌మెడికల్ షాప్ ని తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు తక్కువ ధరల్లో నాణ్యమైన ఔషధాలు అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.జనరిక్ మెడికల్ షాపుల ద్వారా సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కొత్త మెడికల్ షాప్ ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు,వ్యాపార వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా జరిగింది.

## సర్పంచ్ మనోజ్‌కు ఘనసన్మానం

**ప్రజాపక్షం/వేలేరు:** హనుమకొండ జిల్లా వేలేరు మండలం మద్దెలగూడెం గ్రామసర్పంచ్,ఎంఆర్‌పిఎస్ వేలేరు మండలఅధ్యక్షుడు హనుమకొండ మనోజ్‌ను ఆదివారం జాతీయ పోలీట్‌బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ,ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ,ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డు శాంతి సాగర్‌మాదిగ,వేలేరు మండల ఎంఎస్‌పి అధ్యక్షుడు కనుకం రాజయ్య తదితరులు మద్దెలగూడెం సర్పంచ్‌గా ఎన్నికైన సంధర్భంగా హనుమకొండ మనోజ్‌ను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో అధికారప్రతినిధి రామంచ ఏసు,సీనియర్ నాయకుడు శంకర్, సోంపెల్లి అన్వేష్,సింగపురం పవన్,గొల్లపల్లి అనిల్,చిట్యాల రాజు, కొట్టె శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఉచిత డిఫెన్స్ శిక్షణ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** పదవ తరగతి పూర్తి చేసుకుని దేశ రక్షణలో భాగం కావాలని యువతి యువకులకు ఉచిత ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి రామప్ప డిఫెన్స్ జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 21వ తేదీ మంగళవారం రోజు ఉదయం 7:30 నిమిషాల నుండి హనుమకొండ బస్టాండ్ ఎదురుగా గల జేఎన్ఎస్ స్టేడియంలో ఈవెంట్స్ జరగనున్నాయని రామప్ప డైరెక్టర్ ఐలీ కర్ణాకర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలురకు 1600 మీటర్లు, బాలికలకు 800 మీటర్ల పరుగు పందెంతో పాటు హై జంప్, లాంగ్ జంప్ చేయవలసి ఉంటుందని తెలిపారు. ఇందులో క్వాలిఫై అయిన 100 మంది విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్ విద్యతోపాటు డిఫెన్స్ రంగంలో రెండు సంవత్సరాల పాటు రిటైర్డ్ ఆర్మీ, నేవీ ఆఫీసర్ల ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. కాబట్టి డిఫెన్స్ రంగం వైపు ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, రిజిస్ట్రేషన్ కోసం 7416936037, 9000271451 సంప్రదించాలని ఆయన కోరారు.

## 22 నుండి భూపాలపల్లిలో మెగా సమ్మర్ డాన్స్ క్లాసులు ప్రారంభం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పట్టణ ప్రజలకు శుభవార్తగా ప్రముఖ శ్రీ గణేష్ తార డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 60 రోజులపాటు మెగా సమ్మర్ డాన్స్ క్లాసులు ప్రారంభం కానున్నాయని శిక్షణకు డాన్స్ మాస్టర్ రాపర్తి పవన్ తెలిపారు. ఆదివారం డాన్స్ మాస్టర్ పవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా కేవలం 999 ఫీజుతో నాణ్యమైన డాన్స్ శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణకు డాన్స్ మాస్టర్‌గా రాపర్తి పవన్ సేవలందించనున్నారు. మరిన్ని వివరాలకు 8978789842 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## సిఎం రేవంత్ రెడ్డి పర్యటన వివరాలు ఇలా...

**ప్రజాపక్షం/భూపాలపల్లి/మహాదేవపూర్:** జయశంకర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం పర్యటించనున్నారు.పర్యటన వివరాలిలా ఉన్నాయి మధ్యాహ్నం 1.45 గంటలకు నివాసం నుండి బయలుదేరి 2 గంటలకు బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారు.అక్కడినుండి హెలిక్యాప్టర్ ద్వారా 3.00 గంటలకు కాళేశ్వరం ఆలయానికి చేరుకుంటారు.3.05 గంటల నుండి 3.25 గంటల మధ్య కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసి ఆలయంలో భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు.3.30 గంటలకు కాళేశ్వరం నుండి బయలుదేరి 3.45 గంటలకు మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డకు చేరుకుంటారు.అక్కడ 3.45 నుండి 4.30 గంటల వరకు మేడిగడ్డ బ్యారేజ్ ప్రాంతాన్ని పరిశీలిస్తారు.4.35 నుండి 5.30 వరకు అంబట్ పల్లి గెస్ట్‌హౌజ్‌లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.అనంతరం 5.35 నుండి 4.00 గంటల వరకు మీడియా సమావేశంలో పాల్గొంటారు.6.00 గలంటలకు మేడిగడ్డ నుండి రోడ్డు మార్గంలో బయలు దేరి 6.30 గంటలకు కాటారం మండలం నస్తూరుపల్లి గ్రామానికి చేరుకుంటారు అక్కడ 6.30 నుండి 7.45 గంటల వరకు రైతు భరోసా పథకం రెండవ విడత నిధులను విడుదల చేస్తారు.తదుపరి 7.45 గంటలకు నస్తూరుపల్లి నుండి బయలుదేరి రాత్రి 11.15 గంటలకు జూబ్లి హిల్స్‌లోని ఆయన నివాసాని చేరుకుంటారు.

## ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ జన్మదిన వేడుకలను ఎమ్మార్పిఎస్ పట్టణ అధ్యక్షుడు చింతకుంట్ల సదానందం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా చితకుంట సదానందం మాట్లాడుతూ మండలకేంద్రంలో సామాజిక కార్యక్రమాలు చేస్తూ గ్రామ ప్రజల పక్షాన ప్రజా గొంతుకై నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజేపి మండల నాయకుడు కన్నెబోయిన ఐలయ్య యాదవ్,బిసి నాయకుడు సార్ల అనీల్, పిట్టల మధు,దళిత సంఘం నాయకుడు ఆల్ఇండియా అంబేద్కర్ రాష్ట్ర నాయకుడు లింగాల రామయ్య, సీనియర్ నాయకుడు నల్లబాగ ధర్మయ్య, ఎమ్మార్పిఎస్ యువసేన మండల అధ్యక్షుడు మంథని రవితేజ,నాయకులు చింతకుంట్ల రాము,లింగాల సాగర్,సుశాంత్ శ్రీకాంత్,సుమన్,కృష్ణ,శివ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంఘాల నేతల జోలికొస్తే ఊరుకునేది లేదు

**ప్రజాపక్షం/మంగపేట:** హిందూ ధర్మ పరిరక్షణ కోసం స్వచ్ఛందంగా పనిచేస్తున్న నేతల జోలికొచ్చిన వారిపై నోరు పారేసుకున్న ఊరుకునేది లేదని ములుగు జిల్లా శివసత్తుల సంఘం ఇంచార్జ్ మానుపల్లి వేణు స్వామి హెచ్చరించారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రీయ శివాజీ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు తాడోజు శ్రీనివాస చారిని వీవీకి చెందిన ఓ క్రైస్తవ మతానికి చెందిన స్టీఫెన్ అనే వ్యక్తి ఫేస్ బుక్ మెసెంజర్ ద్వారా దుర్భాషలాడి అతన్ని చంపుతానని బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను స్వచ్ఛందంగా సేవ చేస్తున్న హిందూ సంఘాల నేతల జోలికొస్తే, ఊరుకునేది లేదన్నారు. భారతదేశం లో అన్ని మతాలను గౌరవించాలి చట్టానికి లోబడి మాట్లాడాలి ఇలాంటి వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మానుపెల్లి వేణు స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జనగామ మార్కెట్‌లో ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/జనగామ :** జనగామ వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జనగామ మార్కెట్ యార్డులో చిటకూడూరు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎంతో కృతనిచ్చయంతో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించిందని, ఎక్కడా రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని సేకరిస్తుందన్నారు. తేమ, తాలు లేకుండా ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు మద్దతు ధర కోసం ఐకెపి, పిఎసిఎస్ సెంటర్లలో ధాన్యం విక్రయించాలన్నారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం బోనస్ కూడా ఇవ్వనుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టార్పాలిన్ అందిస్తారని, అన్ని వసతులు కల్పించి ధాన్యం కొనుగోలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో



ఏఎంసి వైస్ చైర్మన్ కొల్లూరి నరసింహులు, ఏపిఎం శంకరయ్య, చిటకోడూరు, యశ్వంతాపూర్, పెద్దరాం చర్ల సర్పంచ్‌లు కూకట్ల యాదగిరి, బొల్ల సంపత్, వల్లాల మల్లేశం, సిసి స్వప్న, వ్యాపారులు మాశెట్టి వెంకన్న, ఏఎంసి సూపర్‌వైజర్ శ్రీనివాస్, హమాలి సంఘం అధ్యక్షులు రాజు, నాయకులు ఎల్లయ్య, రమేష్, శ్రీను, దడువాయి సంఘం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు నేడు సిఎం శంకుస్థాపన

### ఏర్పాట్లను పరిశీలించిన అధికార యంత్రాంగం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం మధ్యాహ్నం 3:15 నిమిషాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన,భూమి పూజ చేయనున్నారు. హైదరాబాదు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం మూడు గంటలకు కాళేశ్వరం చేరుకొనున్న సిఎం 3:15 నిమిషాల వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఆలయం వెలుపల సూర్యనారాయణ దేవాలయం పక్కన ఈశాన్య స్థలంలో రూ.230 కోట్లతో చేపట్టనున్న ఆలయ పునరుద్ధరణ,అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం హెలికాప్టర్లో బయలుదేరి మేడిగడ్డ చేరుకోనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేడు కాళేశ్వరం పర్యటన సందర్భంగా కాళేశ్వరం ఆలయాన్ని ఆదివారం సిఎంఒ అధికారులు జిల్లా కలెక్టర్



రాహుల్ శర్మ, ఎస్పి సిరి శెట్టి సంకీర్త్, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ లు సందర్శించి సిఎం పర్యటన ఏర్పాట్ల గురించి చర్చించారు. అనంతరం ఆలయ ఆవరణలో సిఎం శంకుస్థాపన చేయనున్న ప్రదేశాన్ని పరిశీలించారు. భద్రత కట్టుదిట్టంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం రాక సందర్భంగా అర్చకులు ఎవరెవరు ఉండాలి, ఎంత మంది పాల్గొనాలనే విషయంపై ఆలయ ఈవో మహేష్ తో చర్చించారు. వారి వెంట గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## డాబాపై నిద్రిస్తుండగా ఇంట్లో పడ్డ దొంగలు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** నిడిగొండలోని కురుమగూడెంలో శనివారం రాత్రి దొంగలు ఓ ఇంట్లో చొరబడి మూడున్నర తులాల బంగారం, కొంత వెండి, పది వేల నగదు అపహరించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నిడిగొండ గ్రామ శివారులో ల కురుమగూడెంలోని మాల మల్లేష్ వేసవికాలం కావడంతో మండుతున్న ఎండలకు ఉక్కపోత భరించలేక తన ఇంటికి తాళం వేసి డాబాపై పడుకున్నాడు. దీంతో దొంగలు శనివారం రాత్రి అతని ఇంట్లోకి చొరబడి మూడున్నర తులాల బంగారం, కొంత వెండి, నగదు అపహరించారు. తెల్లవారుజామున మల్లేష్ కిందకు దిగి చూడగా దొంగతనం జరిగినట్లు అతను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘ



టన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. పోలీసులు రాత్రివేళలో పెట్రోలింగ్ ముమ్మరం చేసి దొంగతనాలు జరుగకుండా అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## స్థాయికి మించి మాట్లాడటం మానుకో...

**ప్రజాపక్షం/మంగపేట :** స్థాయికి మించి మాట్లాడవద్దని కోగిల మహేష్ ను మంగపేట యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భాను చందర్ హెచ్చరించారు. ఆదివారం భాను మీడియతో మాట్లాడుతూ, ములుగును అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పడానికి సిగ్గుచేటుగా ఉంది మల్లంపల్లి మండలానికి జేడీ మల్లంపల్లి గా మార్చింది మంత్రి సీతక్క కాదా...మీ బిఆర్ఎస్ నాయకులే మంత్రి సీతక్కను గౌరవంతో పాదాభివందనం చేసింది నిజంగా నీకు కనబడడం లేదా..? గుండాలు రౌడీలు అంటూ కాంగ్రెస్ నాయకుల పై అరిస్తే ఊరుకోము, అసలైన రౌడీలు మీరే కదా పోచంపల్లి శ్రీనివాస్ ఇసుక అక్రమ దందా గురించి మీడియా బయట పెడితే మీడియా వ్యక్తుల్ని కారులో నుంచి మరీ బయటకు తీసుకువచ్చి ములుగు పోలీస్ స్టేషన్ ముందు కొట్టిన వ్యక్తివి నువ్వు కాదా..రౌడీలు అంటున్నావు కదా.. భూపాలపల్లిలో భార్య భర్త లాయర్లను కాళేశ్వరం ప్రాజెక్టు మీద జరిగిన అవినీతి కుంభకోణాన్ని బయట పెట్టాలని చూసినా వారిని పట్టపగలే నడిరోడ్డు మీద చంపిన ఘనత మీది కాదా..? ఆర్థిక ఇబ్బందులు కుటుంబ కలహాలతో చని పోయిన వ్యక్తుల దగ్గరికి వెళ్లి శవ రాజకీయాలు చేస్తూ స్వయంగా బిఆర్ఎస్ నాయకులు మమ్మల్ని ఇలా చేశారని వారి కుటుంబాల సైతం బయటపెట్టిన నిజాలు వాస్తవాలు కాదా, మేడారం అభివృద్ధికై వందల కోట్లు రిలీజ్ చేశామని చెప్పుకున్నారు కదా.. అప్పుడు కనిపించని అభివృద్ధి ఇప్పుడు కనబడడం లేదా మేడారంలో రైతుల బాధలు చూడలేక గోదావరి పరివాహ ప్రాంతంలోని రైతులు కోతలకు గురై నాటి నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు వచ్చి చూసినా కానీ.. ఒక్క రూపాయి కూడా కరకట్ట నిర్మాణానికి మంజూరు చేయలేదు..? ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ మంత్రి సీతక్క ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూసినందుకేగా కెసిఆర్ కు నోటీసులు ఇచ్చింది దమ్ము ఉంటే ఆధారాలు ఉంటే ప్రజాపోరు లో తేల్చుకుందాం రండి..? ఇవన్నీ తెలుసుకుని ఎవరి హయాంలో ములుగు అభివృద్ధి చెందిందో తెలుసుకోవడం మాట్లాడడం మంచిది లేకపోతే నీకు కూడా ప్రజా కోర్టులో శిక్షలు తప్పవు అని మంగపేట మండలం యూత్ కాంగ్రెస్ గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్ అన్నారు.

## విద్యా సంస్థల సమగ్ర అభివృద్ధే లక్ష్యం-కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20 నుంచి 26 వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాల కార్యక్రమాన్ని అన్ని సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహాలు, నివాస పాఠశాలల సమగ్ర అభివృద్ధే లక్ష్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు 81 మంది అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని, వారు కేటాయించిన సంస్థలలో రోజువారి కార్యక్రమాలు ఖచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షిస్తారన్నారు. విద్యాసంస్థల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, మౌళిక సదుపాయాల బలోపేతం ప్రధాన ధ్యేయమన్నారు.

## కాంగ్రెస్ మహిళా బిల్లును వ్యతిరేకించడమంటే మహిళలను అవమానపరుచడమే

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** కాంగ్రెస్ మహిళా బిల్లును వ్యతిరేకించడమంటే మహిళలను అవమానపరుచడమేనని బీజేపీ నాయకులు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ అన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళ రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా ఓటు వేసి దేశంలో ఉన్న దాదాపు 78 కోట్ల మహిళ హక్కులను అగౌరవ పరిచిందన్నారు. మహిళ బిల్లును 30 సంవత్సరాలుగా వ్యతిరేకిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. బీజేపీ మహిళ హక్కుల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. మహిళా సాధికారత బీజేపీతో మాత్రమే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మదన్ మోహన్, నాయకులు స్వప్న, రమేష్, లింగ యాదవ్, యాదగిరి గౌడ్, లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతు భరోసా రెండో విడత నిధుల విడుదల లైవ్ ప్రసారం

### 36 వేదికలలో విస్తృత ఏర్పాట్లు

**ప్రజాపక్షం/జనగామ:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలుచేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలలో ఒకటైన రైతు భరోసా పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమం సీఎం రేవంత్‌రెడ్డి నేడు మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసే ముఖ్య ఘట్ట ంగా నిలవనుంది. ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లాలోని మొత్తం 36 రై తు వేదికల వద్ద విస్తృత ఏర్పాట్లతో నిర్వహించనున్నారు. ప్రతి రైతు వేదిక వద్ద ఎలక్ట్రానిక్ డిస్‌ప్లేలు, శబ్ద వ్యవస్థలు, కూర్చునే సౌకర్యాలు, తాగు నీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటుచేశారు. రైతులు సౌకర్యవంతంగా కార్యక్రమాన్ని వీక్షించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## ఇంటర్ ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**ప్రజాపక్షం/కొడకండ్ల:** స్థానిక ఆదర్శ పాఠశాల కొడకండ్ల నందు ఇంటర్మీడియట్ చదివి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ భాను ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక తరగతులను ఇంటర్ విద్యార్థులకు నిర్వహిస్తుందని ఈ తరగతులను 15 ఏప్రిల్ నుండి మే 12 వరకు నిర్వహిస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా అమ్మాయిలకు హాస్టల్ వసతి కల్పిస్తుంది, అదేవిధంగా అబ్బాయిలకు కూడా మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించి కళాశాల ఉపాధ్యాయులచే నిరంతర పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని ఇంటర్ ఫెయిల్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

## పాడె మోసిన ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నవీన్ కుమార్ తండ్రి సత్యనారాయణ మృతిచెందడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం సత్యనారాయణ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి పాడె మూసి దహన సంస్కారాల్లో పాల్గొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సుందర్ రాంరెడ్డి, శ్రీకాంత్, గాంధీ నాయక్, బాలు నాయక్, శ్రీనివాసరావు, దయాకర్, సర్పంచ్‌లు విజయ, నాగన్న , యాకస్వామి, ఉపసర్పంచ్ కిరణ్, కార్యకర్తలు, తదితరులు న్నారు.

## బాధిత కుటుంబానికి రూ.20వేల ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైస వెంకటేశం కూతురు మైస రాణి భర్త రంజిత్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేసి మానవత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, రాష్ట్ర ఎస్‌టి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, దేవరుప్పుల మండల పార్టీ నాయకులు ఏలే సుందర్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు మల్లేష్, సుదం మహేందర్, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత జంపి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రెండవ విడతపై ముఖ్యమంత్రి ప్రసంగం

**ప్రజాపక్షం/నెక్కొండ:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకంలోని రెండవ విడత విడుదల నేడు, అనంతరం ముఖ్యమంత్రి రైతులను, ప్రజలను ఉద్దేశించి చేసే ప్రత్యక్ష ప్రసంగాన్ని నెక్కొండ మండలంలో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా గ్రామ స్థాయిలోనే సమీకరణ కార్యక్రమాలు వేగవంతం చేయబడ్డాయి. ఇప్పటికే పలు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి రైతులకు సమాచారం అందిస్తూ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతున్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం ద్వారా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలు రైతులకు స్పష్టంగా తెలియజేయబడతాయని పేర్కొన్నారు. రైతు వేదికల వద్ద పెద్దయెత్తున ఎల్ఈడి స్క్రీన్లు, శబ్ద వ్యవస్థలు ఏర్పాటు చేసి, ప్రతి రైతు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని సులభంగా వీక్షించేలా చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి రైతులు భారీగా హాజరు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను మరొక్కసారి చాటుకోనుందని, రైతు సంక్షేమం దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు వారికి నూతన ఆశలను కలిగిస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.

## గుండెపోటుతో మాజీ గ్రంథాలయ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి మృతి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి మృతి పట్ల నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నర్సంపేట మున్సిపాలిటి పరిధిలోని సర్వాపురం గ్రామానికి చెందిన పుట్టపాక కుమారస్వామి గుండెపోటుతో అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొని, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నాయకుడని కొనియాడారు. మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్‌గా సేవలందించిన కుమారస్వామి సేవలు చిరస్మరణీయమని అన్నారు. వారి మృతి పార్టీతో పాటు వ్యక్తిగతంగా కూడా తీరని లోటుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భవిష్యత్తులో వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## సామాజిక జమిలి పోరాటాల స్వప్నికుడు కామ్రేడ్ ఎండి గౌస్



**ప్రజాపక్షం/రాయపర్తి:** మనువాద దోపిడి పాలకులకు వ్యతిరేకంగా వర్గ సామాజిక జమిలి పోరాటాలే ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆదివారం అమరజీవి మహమ్మద్ గౌస్ 5వ వర్ధంతి ఆయన స్వగ్రామం కొత్తూరులోని స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ పెట్టుబడిదారి సమాజంలో అంతరాలు హెచ్చు స్థాయికి వచ్చాయని ఎంత శ్రమించినా మెజార్టీ ప్రజానీకానికి కనీస అవసరాలు తీరడం గగనంగా మారిందని ఈ క్రమంలో ప్రజల నుండి వచ్చే వ్యతిరేకతను చీల్చడానికి దోపిడి పాలకులు కులం, మతం, ప్రాంతం పేరుతో రాజ్యాంగాన్ని సైతం నీరుగార్చి రాజకీయాలు చేస్తున్నారని తద్వారా సంపదను పెట్టుబడిదారులకు కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టి తమ స్వార్థ ప్రయోజాలను అధికారాన్ని కాపాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అమరజీవి కామ్రేడ్ గౌడ్ జీవితాంతం అనేక కష్టనష్టాలను ఎదుర్కొని సామాజిక వర్గ జమిలి పోరాటాల కృషికి ప్రయత్నించారని ఆ దిశలో ప్రతి కార్యకర్త అహర్నిశలు పనిచేయాలని అదే అమరజీవులకు ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని అన్నారు. నారాయణలతో పాటు అమరజీవి కామ్రేడ్ గౌస్ సతీమణి గౌ సియా కూతురు, కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో నీటి కొరతపై జర దేఖో సార్లు



**ప్రజాపక్షం /చెన్నారావుపేట:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీరు లేక కొన్ని నెలల నుంచి ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కార్యాలయంలో సుమారు ఏడు నుంచి పది మంది వైద్యులు ప్రతిరోజు వివిధ రకాల విధులు నిర్వహిస్తున్నారు. అయితే వారం వారం జరిగే సమావేశాలకు ఎక్కువమంది వై ద్యులు వస్తారు. ఆరోగ్య కేంద్రంలో త్రాగునీటి, మరుగుదొడ్ల వాడకం కోసం నీరు లేక వైద్యులు ప్లాస్టిక్ బకెట్లతో తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వైద్యులు వాపోతున్నారు. ఒకవైపు జిల్లా వైద్యాధికారులు, ప్రజాప్రతినిధుల కు సమస్య ఉందని చెప్పిన కూడ పట్టించుకోవడంలేదని వైద్యులు బహిర్గతంగా ముచ్చటించుకుంటున్నారు. రోగులకు అత్యవసరమైన చికిత్స చేసి చేతులు కడుక్కుంటామంటే నీళ్లు లేక తెచ్చుకున్న బాటిల్లతోనే కడుక్కోవలసిన దృష్టి ఉందని వైద్యులు చెప్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఒక బోరు, నల్లలు ఉన్నాయి వాటిని మరమ్మతు చేసి నీరు అందేలా చూడాలని వైద్యులు వేడుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు,ప్రజాప్రతినిధులు ఆరోగ్య కేంద్రంలో నీటి ఉండేలా చూడాలని కోరుతున్నారు.

## బెస్త కులాన్ని గుర్తించాలని ఎమ్మెల్యేకు వినతి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బెస్త కులాన్ని గుర్తించాలని, గంగపుత్రులకు జరుగుతున్న అన్యాయంపై వరంగల్ ఉమ్మడి జిల్లా తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు పాక ఓం ప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాక వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షులు తులసి కళ్యాణి, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, కల్లూరి పవన్, రఘులు వరంగల్ పశ్చిమ ఎంఎల్‌ఏ నాయిని రాజేందర్ రెడ్డిని ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం వివిధ వార్త పత్రికలలో కులగణనకు సంబంధించిన కులాల వారీగా జనాభా వివరాలను ప్రచురించడం జరిగిందని, ఇందులో తెలంగాణలో సంప్రదాయ చేపల వృత్తిదారులైన గంగపుత్ర, బెస్త, గూండ్ల కులాలను విస్మరించడం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అగ్ని కుల క్షత్రియులను పేర్కొనడంపై తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు. ఇందులో ప్రధాన కులాలను విస్మరించడమేనని తెలియజేస్తూ వెంటనే ప్రభుత్వ కులగణన నివేదిక ప్రకారం గంగపుత్ర, బెస్త, గూండ్ల వాస్తవ జనాభా సమాచారాన్ని విడుదల చేయాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించాలని, వెంటనే సవరణలు చేపట్టి తమ కులానికి సరైన సంఖ్యను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం పశ్చిమ ఎంఎల్‌ఏ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తగిన చర్యలు చేపడతామని సిఎం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సార్ల శ్రీనివాస్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలుపై ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమే



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలో మొక్కజొన్న కొనుగోలు అంశంపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవేనని మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని తెలిపింది. ఈ సీజన్‌లో మొ క్కజొన్న ఉత్పత్తి అధికంగా రావడంతో మార్కెట్ యా ర్డుల్లో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడినప్పటికీ, ఇప్పటి వరకు సుమారు 30వేల బస్తాల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. అదనపు సిబ్బంది, గన్నీ బ్యాగులు, రవాణా సదుపాయాలు కల్పిస్తూ రైతులకు మద్దతు ధ రకు పూర్తి స్థాయిలో కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకు ంటున్నటుల పేర్కొంది. కొనుగోలు కేంద్రాల్లో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. అవసరమైతే సస్పెన్షన్‌తో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేసింది. గతంలో తమని ప్రభుత్వం ఉన్నప్పుడు సరైన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేని ప్రతిపక్షం, ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదని విమర్శించింది. గతంలో మీ నేత రైతులకు ఇవ్వాల్సిన గన్నీ బ్యాగులు, సుతిలీ పోసల డబ్బులు రూ.200 కోట్లు స్వాహ చేసినట్లు ఆ రోజుల్లోనే తీన్మార్ మల్లన్న ఆరోపించి రుజువు చేస్తానంటే ఎవరు వెళ్లలేదని ఇదేనా రైతులకు మీరు ఇచ్చే గౌరవం అంటూ వారు గు ర్తు చేశారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు లావుడ్య తిరుమ ల్ చౌహాన్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఎవరైన ఏ మైనా నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిషా ్కరం చూపిస్తామని తెలిపారు. ఎంఎల్‌ఏ దొంతి మాధవరె డ్డి చొరవతో నర్సంపేట నియోజకవర్గంలో ముందుగా నె క్కొండలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ఏ ర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర అందించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన గుర్తు చేశారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



**ప్రజాపక్షం/రాయపర్తి:** రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు ఏంద్రాల్లోనే అమ్మాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని మహబూబ్‌నగర్, బందనపల్లి, కొత్తూరు, ఏకే తండా, సూర్య తండ, కొండాపురం, ఊకల్, గట్టికల్, సన్నూరు, వెంకటేశ్వరపల్లి గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని పరిశుభ్రంగా ఉంచి కేంద్రాలకు తీసుకురావాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు సరైన ధర అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సీజన్‌లో సుమారు 17వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ధాన్యం శుద్ధి కోసం టార్పాలిన్లు అందజేసి రైతులకు మంచినీటి సౌకర్యాలు, సెంటర్‌లో నీడ కోసం షెడ్ నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెండ్లి మహేందర్ రెడ్డి, తీగల సాయిలు, చినపాక రజిత రాంబాబు, కందికట్ల స్వప్న సంతోష్, బన్నా నాయక్, సోమ్లా నాయక్, చెవ్వు హేమలత, కాశీనాథం, బద్దం సుగుణమ్మ, కనుకుంట్ల మంజుల అశోక్, బానోత్ లాలిహరి సింగ్, సర్పంచ్ గుగులోత్ అక్రిరాంజీ నాయక్, సంకినేని సారయ్య, గారే సహేంద్ర బిక్షపతి, మాందాటి సుదర్శన్ రెడ్డి, ఎండి నయిమ్, చిన్నబోయిన రవి, ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎలగందుల మురళి, సిఏలు యాకలక్ష్మి, విజయ, రాజేందర్, వెంకన్న, వివిధ గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో పూలవనం ఏర్పాటు దిశగా ముందడుగు

**ప్రజాపక్షం/నెక్కొండ:** చంద్రుగొండ గ్రామ పంచాయతీలో బిసి సంఘ భవనం వెనుక ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలంలో పూలవనం ఏర్పాటు కోసం శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించి స్థలాన్ని పరిశుభ్రంగా మార్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బక్కి కవిత అశోక్, వార్డు సభ్యులు, బిసి సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామ అందాన్ని, పెంపొందించే లక్ష్యంతో పూలవనం ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆమె పేర్కొన్నారు.

## చికెన్ వ్యాపారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** వరంగల్ నగరంలోని కరీమాబాద్ అండర్ రైల్వే గేట్ ప్రాంత చికెన్ వ్యాపారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 40వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీర్జా అక్తర్, ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ కోదాటి అనిల్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీర్జా అక్తర్ మాట్లాడుతూ చికెన్ దుకాణం వ్యాపారులు సంఘంగా ఏర్పడడం శుభసూచకమని, ప్రతి రోజు ఒకే రేటును నిర్ణయించి ప్రజలకు నాణ్యమైన చికెన్ అందించాలని ఆయన సూచించారు. వ్యాపారులు ఐక్యంగా ఉంటే కొనుగోలుదారులకు కూడా అందుబాటులో ధరలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ కోదాటి అనిల్ కుమార్ పాల్గొని ఎన్నికైన వ్యాపారులను అభినందించారు. కోశాధికారిగా ఎరుకొండ సురేష్ బాధ్యతలు స్వీకరించారు. ఆర్గనైజర్లుగా ఎండి అజీజ్, సంతోష్, ఎండి కాజా, సంఘం సభ్యులు, వ్యాపారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.సి 1982 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** ఎస్.ఎస్. సి 1982 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులతో ఎమ్మెల్యే చింతా ప్రబాకర్ పాల్గొన్నారు. 1982 సంవత్సరానికి చెందిన ఎస్.ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం నాడు 44 సంవత్సరాల తరువాత ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంతో సంతోషకర వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. గురువుల పాఠశాల రోజులు స్నేహితులతో గడిపిన సమయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ స్నేహా కన్న మిన్న లోకాన లేదు ఎమ్మెల్యే అన్నారు. ఇలాంటి సమ్మేళనాల ద్వారా పాత స్నే హితులు అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో ఆనందకరమని అన్నారు. తమతో పాటు చదివిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి తిరిగి ఒక చోట కలుసుకోవడం స్నేహానికి ఉన్న విలువను తెలియజేస్తుందన్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించడం అభినందనీయమాని పేర్కోన్నారు. రక్త సంబంద కన్నా స్నేహబందం గొప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గురువును శాలువలు ,పూల దండలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన మిత్రులు రమేష్, చింత గోపాల్, అశోక్ కుమార్, శ్రీనివాస్ ,అమ్రాది మల్లిఖార్జున్ ,కరుణాకర్, లింగం ,మేడం కృష్ణ, పద్మలత, గీత తదితరులు పాల్గొన్నారు.

## డంపు యాడ్ మార్చాలని ఈటెలకు వినతి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మెదక్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యాదవ్ వర్జీనియా సిటీ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆదివారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. మేడ్చల్ అత్వెల్లి కి మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు గురించి పూర్తిగా వివరించారు. వర్జీనియా సిటీ అసోసి యేషన్ సభ్యులు డంప్యాడ్ ను వీలైనంత త్వరగా వేరే ప్రదేశానికి మార్చాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఈటెల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈటలను కలిసిన వారిలో బిజెపి నాయకులు కిరణ్ కుమార్ యాదవ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులంతా సంఘటితమై, హిందూ ధర్మాన్ని కాపాడాలి

భారీ బహిరంగ సభ

పెద్ద ఎత్తున తరలివచ్చి న ప్రజలు

ఆకట్టుకున్న సంస్కృతి కార్యక్రమాలు, వక్తల ఉపన్యాసం




**ప్రజాపక్షం/పాపన్నపేట:**హిందువులు సంఘీటి తమై హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని బ్యా తోల్. తిమ్మాయపల్లి గీత ఆశ్రమం శాంతానంద స్వామీజీ, ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా కార్యవాహ, ఓంకార్, మహిళ ఉపన్యాసకురాలు గంగాభవాని అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేట లోని హై స్కూల్ మైదానంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ బహిరంగ సభ వేదికపై వివిధ పాఠశాల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశానికి ముందు భూమాత, గోమాత, గంగా మాత, తులసిమాత, గీతామాత, పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం, సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా. యువతలో దేశ భక్తి పెంపొందించడమే లక్ష్యమన్నారు. ధర్మం, సంస్కృతి, సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కార్య నిర్వహణ అధ్యక్షులు దుర్గేష్, విభాగ్ కార్యవాహ నాగ భూషణం, సంఘం నాయకులు తోట రవి, సాలె దుర్గేష్, మనోజ్, వివిధ గ్రామాల సర్పంచులు, పలు పార్టీల నాయకులు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించాలి



**ప్రజాపక్షం / గజ్వేల్:**రాష్ట్రంలో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తేవడంతో పాటు ఆర్య వైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని రాష్ట్ర పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న ఆర్య వైశ్యులకు సామాజిక భద్రత అవసరం కాగా, ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చుని తెలిపారు. ప్రధానంగా చట్టసభల్లో రాజకీయ ప్రాతినిథ్యం లోపించిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్య వైశ్యులు ముందుండాలని ఆకాంక్షించారు. కాగా మొదటగా జిల్లా మహిళా విభాగం రూపొందించిన శ్రీ వాసవి మాత పారాయణం పుస్తకాన్ని ఆవిష్కరించగా, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మహాసభ కార్యదర్శి శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నాకర్ గుప్త, అన్నదాన సత్ర చైర్మన్ కొమురవెల్లి శంకరయ్య గుప్త, మండల శాఖ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటయ్య గుప్త, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గుప్త, ప్రధాన కార్యదర్శి హరినాథ్ గుప్త, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు మాధవి గుప్త, ప్రధాన కార్యదర్శి లతా గుప్త పాల్గొన్నారు.

# సంఘం బలోపేతానికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**ఆర్యవైశ్య సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కౌడ శ్రీనివాస్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రజాపక్షం కౌడిపల్లి ఆదివారం తూప్రాన్ లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు కౌడా శ్రీనివాస్ గుప్త ఆర్యవైశ్య సంఘానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం బలోపేతానికి విలేజ్ కమిటీలు ఏర్పాటు చేసి సంఘం బలోపేదమే లక్ష్యంగా పనిచేస్తానని సభాముఖంగా తెలియజేశారు. ప్రముఖ కౌడిపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వ్యాపారవేత్త ఉడత రాజు గుప్తా, నాడ్ల వెంకటేశం గుప్తా, సిద్ధిరాములు గుప్తా, బాలకిషన్ గుప్తా, నర్సింలు గుప్త రవీందర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, శ్రీధర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, సంఘం సభ్యులు పెద్ద పాల్గొన్నారు. కౌడిపల్లి లో శ్రీనివాస్ గుప్తాను కౌడిపల్లి సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్, ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టీం సభ్యులు రాగుల భూమయ్య పటేల్, దేవేందర్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు నియమావళిని పాటించాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్:**ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదా నివారణకు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామంలో ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి అవగాహన మేరకు గ్రామ టిఆర్ఎస్ నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఈ టూరి శివకుమార్ గ్రామ ఉపసర్పంచ్ వీరేశం ల సహకారంతో 100 హెల్మెట్ లను ద్విచక్ర వాహనదారులకు ఎమ్మెల్యే సునీత రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముఖ్య కారణాలు మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడపడం సెల్ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపడం త్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ప్రధాన కారణ కారణాలు అన్నారు ఈ రోడ్డు ప్రమాదాల్లో ప్రతి ఒక్కరికి తలకు తలకు బలంగా దెబ్బలు తలిగి మృత్యువాత పడుతున్నారన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ను ధరించి వాహనాలను నడిపి ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. వాహనాలు నడిపే ముందు తమ వెనుక తమ కుటుంబం ఉందని గ్రహించుకొని వాహనాలు నడపాలని ఆయన తెలిపారు. అంతేగాక ప్రతి ఒక్క వాహనదారుడికి లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పకుండా ఆయన సూచించారు. రుస్తుంపేట గ్రామంలో గ్రామ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ గ్రామ ఉప సర్పంచ్ వీరేష్ లు గ్రామంలోని వాహనదారులకు 100 హెల్మెట్లను పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని గ్రామపంచాయతీ లలో ఇదే మాదిరిగా స్పందించి సర్పంచులు తమ తమ గ్రామంలోని వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేయాలని ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి సూచించారు. మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ గ్రామ సర్పంచ్ వర్ష సుదీప్ ఉప సర్పంచ్ వీరేశం వాహనదారుడు ఉన్నారు.

## నీటి కొరతకు నిసరసనగా జేపుల తాండ గ్రామస్థుల అందోళన

**ప్రజాఫక్షం/సంగారెడి:**సంగారెడ్డి నెల రోజులుగా కొనసాగుతున్న నీటి కొరతకు నిరసనగా జేవుల తాండా గ్రామస్థులు అందోళన చేపట్టారు. సంగారెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రోజులను తలపిస్తూ ఈ జిల్లాలోని గ్రామాలను నీటి సరఫరా సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఉష్ణోగ్రత్తు తీవ్రమవుతున్నప్పటికి నెల రోజులకు పైగా తాగునీటి సరఫరా లేకపోవడంతో సిర్గాపూర్ మండలం జేవుల తాండ గ్రామస్థులు రాస్తారోకో చేపట్టారు. పదే పదే విజ్ఞప్తులు ,పిర్యాదులు చేసినప్పటికి మిషన్ భగీరథ అధికారులు స్పందించడంలో విఫలమవడంతో నివాసితులు వీదుల్లోకి దిగవలసి వచ్చింది. గ్రామస్థులు ప్రతి రోజు చాలా దూరం నుండి నీటిని తెచ్చుకుంటున్నారు. వారిలో కొందరు వ్యవసాయ బోరుభావుల నుండి నీటిని తెచ్చుకుంటే ,మరికొందరు పొరుగు గ్రామాలకు ప్రయాణించి నీటిని తెచ్చుకుంటున్నారు. వారిలో కొందరు వ్యవసాయ బోరు బావుల నుండి నీటిని తెచ్చుకుంటే ,మరికొందరు. పొరుగు గ్రామాలకు ప్రయాణించి నీటిని తెచ్చుకుంటున్నారు. నివాసితులలో చాల మంద రైతులు కావడంతో వారికి ప్రతిరోజు పశువులకు నీరు పెట్టడానికి భారీ మొత్తంలో నీరు అవసరమయ్యేది నివాసితులు తమ రోజులోనిఎక్కువ సమయాన్ని నీటిని తెచుకోవడానికే వెచ్చిస్తున్నారు. దీని వల్ల వారి పనులకు ఆటంకం కలుగుతొంది. ఈ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు, అలా చేయని పక్షంలో తమ నిరసనను మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాపక్షం / గజ్వేల్:**ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుండగా, క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్న గీతాంజలి విద్యాసంస్థలు అగ్రగామిగా నిలుస్తున్నట్లు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఖాజా విరాహత్ అలీ స్పష్టం చేశారు. గజ్వేల్ లో ప్రతిభ చాటిన విద్యార్థులకు విజయోత్సవం కార్యక్రమం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం వెలికి తీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తూ చక్కటి క్రమశిక్షణతో సమాజానికి అందిస్తున్నట్లు తెలిపారు. మానవ జీవితంలో విద్య అత్యంత శక్తివంతమైన సాధనమని, అయితే చక్కటి ప్రతిభ, విలువలతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరడం అత్యంత సులభమని చెప్పారు. సమాజంలో విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో గీతాంజలి విద్యాసంస్థలు ముందుంటుండగా, అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, కన్న తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తేవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎలిశాల లింగం, గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల సభ విజయవంతం కోసం బిఆర్ఎస్ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం / గజ్వేల్:**జగిత్యాల సభ విజయవంతం కోసం ఆదివారం గజ్వేల్ బిఆర్ఎస్ నేతలు శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గులాబీ దళపతి కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న జగిత్యాల బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన, ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు అమలుపై నిలదీయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు పాల రమేష్ గౌడ్, బైరం శివ కుమార్, భీమప్ప, మధుసూదన్ రెడ్డి, కొమురయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, పాండు, పంగ మోహన్ బాబు, పంజా రాజమల్లు, రామస్వామి, దశరథ, వెంకటేశం, యాదగిరి, హైమద్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

